విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి

కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరంకోట

అందరి సహకారంతో జిల్లాలో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా, విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ వెలువరించిన నాటి నుంచి వివిధ దశల్లో ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, పోటీచేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అందరి కంటే ముఖ్యంగా ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పెద్ద ఎత్తున ముందుకొచ్చిన ఓటర్లు అందరినీ ఈ అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైనందుకు ప్రశంసించారు.

వైసిపి ఓటమికి కారణాలెన్నో

- ల్యాండ్ టైట్లింగ్ యాక్టు ముందు రుచించని సంక్షేమ పథకాలు
- నియోజకవర్గాల అభివృద్ధి విస్మరింపుతో వైసిపికి నష్టం
- ప్రజాగ్రహానికి గురిచేసిన ఎమ్మెల్యేల తీరు



ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో టిడిపి తిరుగులేని మెజార్టీ సాధించగా, వైసిపి ఘోర పరాభవానికి గురైంది. ఈసారి జిల్లాలోనూ, రాష్ట్రంలోనూ టిడిపి ఎక్కువ చోట్ల విజయం సాధించవచ్చని చాలా మంది నోట తొలి నుంచీ వినిపించినప్పటికీ మరీ ఇంత దారుణంగా ఓడిపోతుందని ఎవరూ ఊహించలేదు. ఈ రెండు జిల్లాల్లోని 11 అసెంబ్లీ స్థానాల్లో ఒక్కటంటే ఒక్క చోట కూడా గెలవకపోవడం, మంత్రులు సైతం కూటమి సునామీలో కొట్టుకుపోవడం చర్చనీయాశంగా మారింది. ఇందుకు గల కారణాలను విశ్లేషించుకుంటే టిడిపి, జనసేనపై అభిమానం కన్నా వైసిపి వైఫల్యాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు ఎమ్మెల్యేల పని తీరు, దీర్ఘకాలిక సమస్యలను పట్టించుకోకపోవడం, జిల్లా, నియోజకవర్గాల అభివృద్ధి గురించి ఏమాత్రమూ ఆలోచించకపోవడం వంటివి ప్రధాన అంశాలుగా కనిపిస్తున్నాయి. వీటికితోడు ఎన్నికల ప్రచారంలోని చివరి అంకంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చేసిన ప్రచారం ముందు జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు రుచించలేదు. దాదాపు అన్ని చోట్లా టిడిపి గెలుపు, వైసిపి ఓటములను యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, వలస కుటుంబాలవారు ప్రధానంగా ప్రభావితం చేశారు.

ముఖ్యంగా చీపురుపల్లి నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి, మాజీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అతి తక్కువ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉంటాయని చాలా మంది అంచనాలు వేసినప్పటికీ అక్కడ కూడా వైసిపి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత ఓటమి రుచి చూపించింది. టిడిపి అభ్యర్థి మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు అతి తక్కువ సమయంలో బరిలోకి దిగినప్పటికీ విజయం సాధించారు.

గజపతినగరంలో వైసిపి ప్రభుత్వ వ్యతిరేకతకు, ఆపార్టీ అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య గడిచిన ఐదేళ్లు ప్రజల్ని, నాయకుల్ని ఖాతరు చేయకపోవడం, భూ ఆక్రమణలు చేశారనే ఆరోపణలు ప్రతికూలత సృష్టించాయి. ప్రభుత్వ వ్యతిరేతను, ఎమ్మెల్యేపట్ల ఉన్న అసంతృప్తి వాదులను కలుపుకోవడంలో టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ సఫలీకృతులయ్యారు. దీనికితోడు శ్రీనివాస్ కొత్తగా రాజకీయాల్లోకి రావడంతో ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. ఇవే ఆయన విజయానికి కారణమని చెప్పుకోవచ్చు. అప్పల నర్సయ్యకు కంచుకోటగావున్న దత్తిరాజేరు మండలంలో ప్రతి గ్రామంలోనూ 100 నుంచి 400 వందల ఓట్లు వరకు నష్టం జరిగింది. మిగిలిన మండలాల్లోనూ అదే పరిస్థితి.

నెల్లిమర్లలో జనసేన అభ్యర్థి లోకం మాదవి గెలుపు వెనుక టిడిపి పూర్తిస్థాయి సహకారం ఉంది. దీనికితోడు పూసపాటిరేగ లోని వైసిపికి చెందిన కొన్ని పంచాయతీల్లో ఓ వ్యక్తి కనుసన్నల్లో టిడిపికి ఎక్కువ ఓట్లు పడ్డాయనడంలో సందేహం లేదు. ఆమె ప్రత్యర్థి ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో భూములు, కొండలు ఆక్రమించు కున్నారన్న ప్రచారం కూడా జనసేన గెలుపునకు ఒక కారణంగా చెప్పుకోవచ్చు. దీనికితోడు గడిచిన ఐదేళ్లలో సిట్టింగ్ ఎమ్మెల్యే సొంత పార్టీ నాయకులను పక్కనెబట్టి ఇతర పార్టీలకు చెందినవారు చెప్పిన విధంగా నడుచుకోవడంతో కొంత నష్టపోవాల్సి వచ్చింది.

బొబ్బిలిలో టిడిపికి తొలి నుంచీ సొంత బలం ఉంది. దీనికి అభ్యర్థి బేబీ నాయనకు వ్యక్తిగత చర్మిష్మా తోడైంది. మరోవైపు గత ఎన్నికల్లో శంబంగి, జగన్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. ఇవన్నీ బేబీ నాయన గెలుపునకు కలిసొచ్చే అంశాలుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ చిత్తుగా ఓడిపోతుందనుకున్న వైసిపి చివరి దశలో పుంజుకున్నట్టు చర్చ జరిగినప్పటికీ ఓటమి తప్పలేదు.

రాజాంలో వైసిపి ఎమ్మెల్యే కంబాల జోగులు గడిచిన ఐదేళ్లలో స్వంతత్రంగా పనిచేయ లేకపోవడం వల్ల క్రమంగా టిడిపి బలపడింది. దీనికితోడు టిడిపి అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ గతంలో మంత్రిగా కొన్ని అభివృద్ధికార్యక్రమాలు చేపట్టడం, ఎన్నికల్లో వ్యూహాత్మక రాజకీయాలు చేయడం కలిసొచ్చే అంశాలు.

విజయనగరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి కార్పొరేటర్లను పక్కనెబట్టి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏకచక్రాదితప్యం చలాయించడం పట్ల జనాల్లో కూడా వ్యతిరేకత వ్యక్తమైంది. కోలగట్లపై ఇలాంటి అసంతృప్తిని వ్యతిరేకంగా మార్చడంలో టిడిపి వ్యూహాత్మక రాజకీయాలు చేసింది. టిడిపి అభ్యర్థి అదితి విజయలక్ష్మి గజపతిరాజు గతంలో ఓటమి చవి చూడడంతో ఈసారి కొంతమేర సానుభూతి కనిపించింది. ముఖ్యంగా నగరంలోని యువత టిడిపి, జనసేన తరపున పనిచేశాయి. వైసిపి అతినమ్మకం చివరి క్షణాల్లో టిడిపి తనకు అనుకూలంగా మార్చుకుంది.

పార్వతీపురం మన్యం జిల్లాలో పార్వతీపురం అసెంబ్లీ వైసిపి గెలుస్తుందని తొలి నుంచీ చర్చ నడిచినప్పటికీ, టిడిపిలోని గ్రూపు రాజకీయాలను అభ్యర్థి విజయ చంద్ర వ్యూహాత్మకంగా పక్కనబెట్టి, పార్టీ పునాదిని బలోపేతం చేసుకున్నారు. దీనికితోడు వైసిపి అభ్యర్థి దందాలు, దురుసుగా వ్యవహరించిన తీరు ప్రజలకు మింగుడు పడలేదు. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన జనం ఎన్నికల్లో ఓటమి రుచిచూపించారు.

పాలకొండలో టిడిపి సహకారంతో జనసేన వచ్చే అవకాశం ఉందని తొలి నుంచీ చర్చసాగింది. అదే పార్టీలోని కొందరు నాయకులు వ్యవహారశైలితో గెలుపుపై అనుమానాలు వ్యక్తమైనప్పటికీ వైసిపి పట్ల ఉన్న వ్యతిరేకత, జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణకు కలిసి వచ్చింది. వైసిపి అభ్యర్థి గతంలో రెండుసార్లు గెలిచినప్పటికీ పెద్దగా అభివృద్ధి చేయకపోవడం, జయకృష్ణ గతంలో రెండుసార్లు టిడిపి తరపున ఓడిపోవడం కూడా జనసేన గెలుపునకు కారణమని చెప్పుకోవచ్చు.

సాలూరులో టిడిపిలో దీర్ఘకాలికంగా ఉన్న ముఠాలు, కుమ్ములాటలు ఈసారి పూర్తిగా తగ్గాయి. ముఠాలపట్ల అధిష్టానం కూడా ఓ కన్నేయడంతో ఆ మేరకు నష్టం తగ్గింది. టిడిపి అభ్యర్థి సంధ్యారాణి ఓసారి ఎంపీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీసినప్పటికీ ఓడిపోవడంతో ఈసారి సానుభూతి పెరిగింది. ఇవన్నీ టిడిపి గెలుపునకు దోహదపడ్డాయి.

కురుపాంలో వైసిపి అభ్యర్థి పుష్పశ్రీవాణి ఏకపక్ష వైఖరి, సొంత పార్టీ నాయకులను, గిరిజనులను పట్టించుకోకపోవడం, సమస్యలపట్ల స్పందించకపోవడం, అభివృద్ధి చేయక పోవడం వంటి కారణాల వల్ల జనాల్లో వ్యతిరేకత పెరిగింది. దీనికితోడు టిడిపిలోని నాలుగు గ్రూపులు ఈసారి ఐక్యంగా పనిచేశాయి. దీంతో టిడిపి అభ్యర్థి తోయక జగదీశ్వరి స్థానిక గిరిజనురాలు అనే భావన ఎక్కువ మందిలో పాకింది. ఈనేపథ్యంలో పుష్పశ్రీవాణి ఓటమి తప్పదనే ఊహాగానాలు పోలింగ్‌కు ముందు నుంచే వినిపించాయి.

మంత్రులెవరు?

ఫలితాల వెల్లడితో ఆసక్తికరమైన చర్చ



ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

మొన్నటి వరకు ఫలితాల ఉత్కంఠ.. అంతకు ముందు పోలింగ్‌పై ఆసక్తికరమైన రచ్చ.. ఇప్పుడు విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో మంత్రులెవరు? ఎవరికి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి? వారికి ఏ శాఖలు ఇచ్చే అవకాశం ఉంది? ఇదీ తాజాగా సాగుతున్న చర్చ. విజయనగరం జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ముగ్గురు సీనియర్లు ఉండగా, మరో నాలుగు చోట్ల కొత్త ముఖాలు ఉన్నాయి. ఇందులో జనసేన ఒకరు, మిగిలిన ముగ్గురూ రాజకీయ నేపథ్యం ఉన్నవారే. ఈ నేపథ్యంలో అధిష్టానం మంత్రి పదవులు ఎవరికి కట్టబెడుతుందో వేచిచూడాల్సిందే. చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు గతంలో శ్రీకాకుళం జిల్లా కోటాలో అనేక దఫాలు మంత్రిగా పనిచేశారు. రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళి మోహన్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా సేవలందించారు. ఈ అనుభవంతో వీరు మరోసారి మంత్రి పదవులు ఆశించడం సహజం. సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ముచ్చటగా మూడోసారి గెలిచారు. ఆమె తాత కోళ్ల అప్పలనాయుడు కూడా టిడిపి ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, మంత్రిగా కూడా పనిచేశారు. ఈ నేపథ్యంలో ఈ ముగ్గురూ మంత్రి పదవుల రేసులో ఉన్నారు. మరోవైపు టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు మంత్రిగానే ఉన్నారు. మరోమాటలో చెప్పాలంటే ఆయన మంత్రిగా లేని చంద్రబాబు ప్రభుత్వాలు లేవనే చెప్పుకోవచ్చు. 2014 ఎన్నికల్లో ఎమ్‌పిగా గెలవడంతో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పదవిని కట్టబెట్టారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆయన పోటీలో లేనప్పటికీ ఆయన వారసురాలిగా అదితి విజయలక్ష్మి గజపతిరాజు విజయనగరం అసెంబ్లీ నుంచి పోటీచేసి విజయం సాధించారు. జిల్లాలో మరెవరికీ లేనంతగా 60,609 ఓట్ల మెజార్టీ కూడా వచ్చింది. ఈనేపథ్యంలో అశోక్, చంద్రబాబు సన్నిహితం, మిత్రబంధం, చరిష్మా అదితికి అనుకూలంగా మారుతాయా? లేదా? అన్నది వేచిచూడాల్సిందే. ఒకవేళ అదితికి అవకాశం లేకపోతే బేబినాయన పేరు తప్పక పరిశీలనలో ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అటు కళావెంకటరావు చాలా సార్లు మంత్రిగా పనిచేసిన నేపథ్యంలో మరోసారి మంత్రి పదవి కట్టబెట్టి ఆయన అనుభవాన్ని ఉపయోగించుకుంటారా? లేక ఈసారి కొత్తవారికి ఇవ్వాలనే ఉద్దేశంతో పక్కనబెడతారా? అన్న చర్చసాగుతోంది. ఇక మురళీమోహన్‌కు సామాజిక తరగతి కోటాలో వస్తేరావచ్చు.. అంటూ ప్రచారం జరుగుతోంది. లలితకుమారి మంత్రి రేసులో ఉన్నట్టుగా బోగట్టా.

వాస్తవానికి టిక్కెట్ల కేటాయింపు మొదలుకుని పార్టీ పదవుల వరకు ఇటీవల కాలంలో యువతను ప్రోత్సహిస్తున్న సంగతి తెలిసిందే. ఇదే పరిస్థితి కొనసాగితే గజపతినగరం ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్ పేరు తప్పక పరిశీలనకు వెళ్తుందని విశ్లేషకుల అంచనా. జనసేన కోటాలో విజయనగరం నుంచి మంత్రి పదవి కేటాయిస్తే నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని మంత్రి పదవి వరించినట్టే. ఇవన్నీ స్థానిక పరిస్థితులు మాత్రమే. వాస్తవానికి విజయనగరం జిల్లాకు ప్రతిసారి రెండు మంత్రి పదవులు కేటాయించేవారు. ఇందులో జిల్లాను నడిపించే నాయకత్వం, సామాజిక న్యాయం పాటించేవారు. ఈసారి ఏ అంశాల ప్రాతిపదికన మంత్రి పదవులు కేటాయిస్తారో వేచిచూడాల్సిందే.

అటు పార్వతీపురం మన్యం జిల్లాలో ఒక మంత్రి పదవి ఖాయమని చెప్పుకోవచ్చు. అది కూడా గత ప్రభుత్వం మాదిరిగా గిరిజన సంక్షేమ శాఖ ఇవ్వవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జిల్లాలో సాలూరు, కురుపాం, పాలకొండ నియోజకవర్గాల్లో గిరిజన ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో సీనియర్‌గా ఉన్న గుమ్మడి సంధ్యారాణికే అవకాశం రావచ్చనే చర్చ నడుస్తోంది.

కోలగట్ల ఓటమికి కారణం..

ఆధిపత్య ధోరణే?

కొంపముంచిన అతివిశ్వాసం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలో చేసిన అభివృద్ధి పనులే తన విజయంలో కీలకపాత్ర వహిస్తాయనే నమ్మకం కంటే ఆధిపత్య ధోరణి వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి ఓటమికి కారణంగా తెలుస్తోంది. విజయం నల్లేరు మీద నడక అన్న మాట నుంచి చేసిన అభివృద్ధి కంటే నగరంలో పై స్థాయి నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు చేసిన అతే.. ఓటమికి కారణంగా నిలిచాయి. ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కోలగట్ల వీరభద్రస్వామి, నగర పాలక సంస్థ పాలకవర్గాన్ని తన చేతుల్లో పెట్టుకోవడం, అన్ని తానై పని చేయడం, దిష్టిబొమ్మలా పాలకవర్గం ఉండటం కూడా ఓటమికి కారణంగా నిలిచాయి. ఐదేళ్ల పాలనలో 48 మంది కార్పొరేటర్లు తన అనుచరులు కావడం, ఎవరు కూడా స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి లేకపోవడం కూడా నష్టాన్ని కలిగించాయి. రూ.లక్షలు ఖర్చు చేసి కార్పొరేటర్‌గా గెలిచినా ఉపయోగం లేకపోయిందంటూ ఎన్నికల్లో మనస్ఫూర్తిగా పనిచేయలేదన్న విషయం వెల్లడింది. మరో వైపు నగరంలో కుళాయి కావాలన్నా, వీధి లైటు కావాలన్నా, రోడ్లు కాలువలు కావాలని అడగాలంటే కార్పొరేటర్లు సైతం 'ఎమ్మెల్యేను అడగండి' అని చెప్పే పాలన సాగింది. ఏది కావాలన్నా అయితే సచివాలయం లేదా ఎమ్మెల్యే తప్ప కార్పొరేటర్ స్థాయి వారికి తగిన గుర్తింపు లేకపోయింది. మరోవైపు నగరంలో పలు భూములు ఆక్రమించుకున్నారనే ప్రచారం, కోలగట్ల అల్లుడు కౌశిక్ రియల్ ఎస్టేట్

వ్యాపారంలో దుందుడుగు చర్యలు స్వామి ఓటమికి కారణంగా నిలిచాయన్న చర్చ సాగుతోంది. మరో వైపు అధికారులు సైతం పని చేసే విషయంలో బాధ పడటం, చిన్న చిన్న భూ తగాదాల్లో, ఆస్తులు వివాదాల్లో వేలు పెట్టడం కూడా ప్రజల తిరస్కరణకు కారణంగా నిలిచింది. నగర పాలక సంస్థలో కాంట్రాక్టర్లకు అధిక వడ్డీలకు అప్పులిచ్చి వారికి లాభాలు లేకుండా అప్పులు పాలు చేయడం కూడా ఓటమికి కారణాల్లో ఒకటిగా నిలిచింది. ఈ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో కార్పొరేటర్లు పని చేయకపోవడం, వార్డుల్లో వారికి వ్యతిరేకంగా పోటీ నాయకులను తయారు చేయడం, ఎన్నికల్లో వైసిపి కేడర్‌కు తప్ప మిగిలిన వారికి డబ్బులు ఇవ్వలేదన్న ప్రచారం కూడా నగర వాసుల ఆగ్రహానికి గురైనట్లు తెలిసింది. కారణాలు ఏవైనా నగరంలో అభివృద్ధి మంత్రం ఫలించలేదు. ప్రభుత్వంపై వ్యతిరేకత కూడా ఓటమికి కారణంగా నిలిచింది.

ఎక్కడ పొరపాటు జరిగిందో!

ఓటమికి కారణాలపై సమీక్షిస్తాం : జెడ్‌పి చైర్మన్

మాట్లాడుతున్న జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

'సార్వత్రిక ఎన్నికలు ఫలితాలు నిరాశ పరిచాయి. ఎన్నికల్లో ఓటమికి కారణాలు ఏమిటో, ఎక్కడ పొరపాటు జరిగిందో సమీక్ష చేసుకుంటామ'ని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జెడ్‌పి చైర్మన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తామన్నారు. గత ఐదేళ్లలో అందించిన పరిపాలన, తమ పనితీరు ప్రజలు మనోభావాలకు అనుగుణంగా లేదనేది అర్థమైందని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుంచి ఎన్నికల్లో గెలుపు కోసం పని చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం అందుబాటులో ఉంటామని, ప్రజలు గొంతుకను వినిపించేందుకు ముందుంటామని చెప్పారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఎవరూ అధైర్యపడొద్దని భరోసానిచ్చారు. ప్రజా సమస్యల పట్ల, ప్రజల పక్షాన ఉంటామని తెలిపారు. గెలిచిన ఎమ్మెల్యేలకు, ఎమ్‌పిలకు అభినందనలు తెలియజేశారు. ఎన్నికైన వారు ప్రజల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటారని ఆశిస్తున్నామన్నారు. పార్టీ తరపునా, జెడ్పీ చైర్మన్‌గానూ పూర్తిగా జిల్లా అభివృద్ధిలో సహకారం ఉంటుందన్నారు. కూటమి ఎన్నికల హామీలను నెరవేర్చాలని కోరారు. సమావేశంలో వైసిపి నాయకులు సూర్యనారాయణరాజు, జైహింద్, పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌లో

సైకిల్‌దే హవా

వైసిపిపై తీవ్ర వ్యతిరేకత కనబర్చిన ఉద్యోగులు



ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పోస్టల్ బ్యాలెట్‌లోనూ సైకిల్ హవా కొనసాగింది. విజయనగరం పార్లమెంటులోనూ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా టిడిపికే పడ్డాయి. అరకు పార్లమెంట్ ఫలితం మాత్రం ఇందుకు మినహాయింపుగా చెప్పుకోవచ్చు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులకు, జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించిన విషయం విదితమే. ఈ ఓటర్లు దాదాపు అన్ని చోట్లా టిడిపికే మొగ్గుచూపారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలోని మొత్తం 11 అసెంబ్లీ స్థానాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని ఒక్కసారి పరిశీలిస్తే... విజయనగరం అసెంబ్లీ స్థానంలో 4,892 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలవ్వగా ఇందులో అత్యధికంగా టిడిపి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుకు 3,433 ఓట్లు పడ్డాయి. వైసిపికి 1282, స్వతంత్ర అభ్యర్థి మీసాల గీతకు 93 చొప్పున ఓట్లు పడ్డాయి. బొబ్బిలిలో 3147 ఓట్లకు గాను 2,255 ఓట్లు టిడిపికి పోలవ్వగా, వైసిపికి కేవలం 843 ఓట్లు పడ్డాయి. గజపతినగరంలో పోలైన 2,620 పోస్టల్ బ్యాలెట్లకుగాను టిడిపికి 1,738 ఓట్లు, వైసిపికి 836 ఓట్లు పడ్డాయి. రాజాంలో 3,255 ఓట్లకు గాను టిడిపికి 2,280, వైసిపికి 911 ఓట్లు పడ్డాయి. చీపురుపల్లిలో పోలైన 1975 ఓట్లలో 1142 ఓట్లు టిడిపికి, 911 ఓట్లు వైసిపికి వెళ్లాయి. నెల్లిమర్లలో 2,355 ఓట్లకు గాను జనసేనకు 1,596, వైసిపికి 677 చొప్పున ఓట్లు పడ్డాయి. ఎస్.కోటలో 2,848 ఓట్లకు గాను టిడిపికి, 1,916 వైసిపికి 851 ఓట్లు చొప్పున పడ్డాయి. విజయనగరం పార్లమెంట్ పరిధిలో మొత్తంగా 20,532 పోస్టల్ బ్యాలెట్లు పోలవ్వగా ఇందులో అత్యధికంగా 13,829 ఓట్లు టిడిపికి పడ్డాయి. ఆ తరువాత స్థానంలో వైసిపికి కేవలం 6,071 ఓట్లు మాత్రమే రావడం విశేషం.

పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,850 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. ఇందులో టిడిపికి 1917 ఓట్లు రాగా, వైసిపికి కేవలం 873 మాత్రమే పడ్డాయి. పాలకొండలో 2,785 ఓట్లు పోలవ్వగా, జనసేనకు 1857 ఓట్లు, వైసిపికి 807 ఓట్లు పడ్డాయి. కురుపాంలో 2,846 ఓట్లకు గాను టిడిపికి 2,169 ఓట్లు పడగా, వైసిపికి కేవలం 595 ఓట్లు మాత్రమే పడ్డాయి. సాలూరులో 2,031 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకుగాను టిడిపికి 1,339, వైసిపికి 664 ఓట్లు చొప్పున వచ్చాయి. సాధారణంగా ఉద్యోగులు, జర్నలిస్టులు స్పష్టమైన రాజకీయ వైఖరితో ఉంటారనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కుటుంబాల జీవనోపాధిలో ఉద్యోగులు కీలకంగానే ఉంటారు. ఈ నేపథ్యంలో వీరి కుటుంబాలను కూడా టిడిపి వైపు మళ్లించేందుకు అవకాశం ఉంటుందని పలువురు విశ్లేషిస్తున్నారు.

జాతీయ సాహస అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-విజయనగరంకోట

టెన్జింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సెట్విజ్ సిఇఒ బి.రామగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2021, 2022, 2023లో భూమి, సముద్రం, గాలిపై సాధించిన సాహస కృత్యాల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. భారత యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ అవార్డు కింద టెన్జింగ్ నార్గే కాంస్య విగ్రహంతోపాటు ప్రశంసాపత్రం, రూ.15 లక్షలు అందిస్తుందని తెలిపారు. http://awards.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు నకలు కాపీని సెట్విజ్ కార్యాలయంలో గానీ, మెయిల్ setviz@yahoo.com ద్వారా గానీ సమర్పించాలని తెలిపారు. వివరాలకు 82475 54334 నంబరును సంప్రదించాలని సూచించారు.

ఆన్‌లైన్‌లో 'టెన్త్' రీకౌంటింగ్ ఫలితాలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తు చేసిన విద్యార్థుల ఫలితాలను www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందించినట్లు డిఇఒ ప్రేమ్‌కుమార్ ఒక ప్రకటనలో సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఫలితాలను స్కూల్ లాగిన్‌లో డౌన్‌లోడ్ చేసి, ఆయా విద్యార్థులకు సాఫ్ట్, హార్డ్ కాపీలను అందించాలని సూచించారు.

నోటాకు ఓట్లు గళగళ

- పార్వతీపురం మన్యంలోనే ఎక్కువ శాతం
- విజయనగరం పార్లమెంట్‌లో ఎమ్‌పి కలిశెట్టికి క్రాస్ ఓటింగ్
- కోలగట్ల ఓట్లతో సమానంగా టిడిపి మెజార్టీ ఓటింగ్



ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్నో చిత్ర, విచిత్రాలు చోటు చేసుకున్నాయి. ఫలితాలు వన్ సైడ్ వార్‌లో వచ్చినప్పటికీ దాదాపు అన్నిచోట్లా అభ్యర్థులను ఇష్టపడక వేలాది మంది ఓటర్లు తమ ఓట్లను నోటాకు గుద్దేశారు. అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థికి ఈసారి ఓట్లు బాగానే పెరిగాయి. కానీ, మిగిలిన 12మంది ఎంపీ అభ్యర్థులను ఇష్టపడని ఓటర్లు అరలక్షకుపైగానే ఉన్నారు. విజయనగరం పార్లమెంట్‌లో ఎంపీ కలిశెట్టికి క్రాస్ ఓటింగ్ పడింది. విజయనగరం అసెంబ్లీలో వైసిపి అభ్యర్థికి వచ్చిన ఓట్లు, ఆయనపై విజయం సాధించిన అతిధి విజయలక్ష్మి గజపతిరాజుకు వచ్చిన మెజార్టీ ఓట్లతో సమానంగానే ఉండడం గమనార్హం. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో మొత్తం 11 అసెంబ్లీ స్థానాల్లో గెలిచినవారిలో తొమ్మిది మంది కొత్తముఖాలే.

లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలన్నింటిలో 8 నుంచి 13 మంది వరకు పోటీచేసిన సంగతి తెలిసిందే. వీరందర్నీ వ్యతిరేకిస్తూ విజయనగరం, పార్వతీపురం జిల్లాల్లో మొత్తం 34,163 మంది నోటాకు ఓట్లు వేశారు. ఇందులోనూ మన్యం జిల్లా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. అత్యధికంగా సాలూరు నియోజకవర్గంలో 5,743 మంది, కురుపాంలో 4,761 మంది, పాలకొండలో 4,260 మంది, పార్వతీపురంలో 3,465 మంది నోటాకు వేశారు. విజయనగరం జిల్లా పరిధిలో అత్యధికంగా గజపతినగరంలో 3,729, నెల్లిమర్లలో 3,305 మంది నోటాకు వేశారు. బొబ్బిలిలో అత్యల్పంగా 175 మాత్రమే నోటాకు ఓట్లు పడ్డాయి. విజయనగరంలో 1,365 మంది, ఎస్.కోటలో 1969 మంది, చీపురుపల్లిలో 2,855 మంది, రాజాంలో 2,536 మంది నోటాకు వేశారు. విజయనగరం పార్లమెంట్‌లో 15మంది పోటీలో నిలిచినప్పటికీ 23,250మంది నోటాకు వేయగా, అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో 13మంది అభ్యర్థులను వ్యతిరేకిస్తూ 50,470 మంది నోటాకు వేశారు. దీన్నిబట్టి ఏజెన్సీ ప్రాంతంలోని అభ్యర్థులపై ప్రజావిశ్వాసం తగ్గినట్టుగా కనిపిస్తోంది. అరకు సిపిఎం ఎంపి అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స 1,23,129 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. గతంతో పోలిస్తే ఆయనకు ఓట్లు బాగా పెరిగాయి. విజయనగరం అసెంబ్లీ వైసిపి అభ్యర్థి (శాసన సభ మాజీ డిప్యూటీ స్పీకర్) కోలగట్ల వీరభద్రస్వామికి స్వామికి 60,632 ఓట్లు రాగా, ఆయనపై విజయం సాధించిన పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుకు 60,609 ఓట్లు మెజార్టీ రావడం గమనార్హం. ప్రత్యర్థికి వచ్చిన ఓట్లతో దాదాపు సమానంగా ఆమెకు మెజార్టీ వచ్చిందని జనం చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యేల ఓట్లతో పోలిస్తే విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకు ఓట్లు అధికంగా వచ్చాయి. ఏడు నియోజకవర్గాల్లోని టిడిపి అభ్యర్థులందరికీ కలిపి 2,32,169 ఓట్ల మేర మెజార్టీ రాగా, ఎంపీకి 17,182 ఓట్లు అదనంగా రావడం గమనార్హం. దీన్నిబట్టి పలు చోట్ల కలిశెట్టికి అదనంగా క్రాస్ ఓట్లు పడ్డాయని స్పష్టమౌతోంది.

ఈ రెండు జిల్లాల్లో గల మొత్త 11 అసెంబ్లీ స్థానాల్లో పార్వతీపురం, సాలూరు, పాలకొండ, కురుపాం, విజయనగరం, గజపతినగరం, బొబ్బిలి, నెల్లిమర్లలో కొత్త ముఖాలే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. వీరంతా రాజకీయ వారసత్వం ఉన్నవారు. మిగిలిన ముగ్గురిలో రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖమంత్రిగా పనిచేశారు. చీపురుపల్లిలో ఎన్నికైన కిమిడి కళావెంకటరావు చంద్రబాబు ప్రభుత్వంలో పలు శాఖల మంత్రిగా పనిచేశారు. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఇప్పటి వరకు మూడు సార్లు విజయం సాధించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

కనకమహాలక్ష్మమ్మ సన్నిధిలో కళా

ప్రజాశక్తి- చీపురుపల్లి

చీపురుపల్లి నుంచి ఎమ్మెల్యేగా గెలిపొందిన కిమిడి కళావెంకటరావు బుధవారం కనకమహలక్ష్మి అమ్మవారిని దర్శించుకొన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొంది చీపురుపల్లి వచ్చిన కళావెంకటరావుకి చీపురుపల్లి నియోజకవర్గంలో గల నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు బారీగా తరలి వచ్చారు. అనంతరం అమ్మవారి ఆలయానికి వెళ్లి కళా వెంకటరావు, కిమిడి నాగార్జున, రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్‌నాయుడు కనకమహలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కళావెంకటరావుకి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం చీపురుపల్లి నటరాజ్ రెసిడెన్సీ వద్ద కార్యకర్తలను కలిసి మాట్లాడారు.

అమ్మవారి చిత్రపటాన్ని అందుకుంటున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు

పైడితల్లమ్మను దర్శించుకున్న మాధవి

ప్రజాశక్తి - భోగాపురం

మొక్కులు తీర్చుకుంటున్న ఎమ్మెల్యే లోకం మాధవి

మండలంలోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారిని ఎమ్మెల్యేగా ఎన్నికైన లోకం మాధవి మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. గతంలో పతివాడ నారాయణస్వామి నాయుడు ఎప్పుడు గెలుపొందినా పైడితల్లమ్మను దర్శించుకునేవారు. ఈ నేపథ్యంలో గెలిచిన తర్వాత ఆమె రామతీర్థం, విజయనగరం పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని పోలిపల్లి వచ్చారని టిడిపి మండల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ తెలిపారు. అనంతరం లోకం మాధవి దంపతులను గెలుపొందిన సందర్భంగా టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు, సత్యనారాయణ శాలువ కప్పి సన్మానించారు. కర్రోతు రాజు, శ్రీనివాసరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

2025వ సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం అందించే పద్మ పురస్కారాలకు అంతర్జాతీయ క్రీడలలో అత్యున్నత ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన క్రీడాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు వివరాలను www.padmaawards.gov.in వెబ్‌సైట్‌లో పొందవచ్చు. ఈ వెబ్‌సైట్‌లో క్రీడాకారులు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకొని ఆ పత్రాలను వర్డ్, పిడిఎఫ్ ఫార్మెట్లలో sportsinap@gmail.com, incentives.schemes@gmail.com మెయిల్‌కు ఆగస్టు ఒకటో తేదిలోగా పంపించాలి. అలా చేస్తే అర్హులైన క్రీడాకారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని ఆయన తెలిపారు.

'ప్రజాతీర్పును శిరసా వహిస్తాం'

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ఎన్నికల్లో ప్రజా తీర్పును శిరసా వహించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని ఎంపిపి అంబళ్ల సుధారాణి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు అన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును శిరసా వహించి పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకూ ఇచ్చినప్పటికీ ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడంలో విఫలమయ్యాయని ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకొని దిద్దు బాటు చేసుకోని తిరిగి పూర్వ వైభవాన్ని పొందడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. పార్టీ గెలవలేదని కార్యకర్తలు, నాయకులు అధైర్య పడొద్దని అన్ని విధాలా పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అభినందనల వెల్లువ

బొబ్బిలి: బేబినాయనను అభినందిస్తున్న టిడిపి, జనసేన నాయకులు

విజయనగరంకోట: ఎమ్మెల్యే అదితికి స్వీట్ తినిపిస్తున్న మహిళా కార్యకర్తలు



గజపతినగరం : అశోక్ గజపతిరాజును కలిసిన గజపతినగరం ఎమ్మెల్యే శ్రీనివాస్

కూటమి నుంచి బరిలో దిగి ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన నాయకులను, వారికి అండగా నిలిచి గెలిపించిన నాయకులను టిడిపి, జనసేన కార్యకర్తలు కలిసి బుధవారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలు చోట్ల సత్కారాలు, సమావేశాలు, అభినందన సభలు నిర్వహించారు.

- ప్రజాశక్తి, యంత్రాంగం

ఎస్‌కోట: ఎమ్మెల్యే లలితకుమారికి అభినందనలు తెలుపుతున్న నాయకులు

భోగాపురం: కర్రోతును సత్కరిస్తున్న నాయకులు

భోగాపురం: ఎమ్‌పి అప్పలనాయుడును సత్కరిస్తున్న కర్రోతు సత్యనారాయణ

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి- శృంగవరపుకోట

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జి. అప్పలనాయుడు అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం కోర్టు ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విరివిగా చెట్లు పెంచాలన్నారు. సూపరింటెండెంట్ వి.సంపత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి. సూరి దేముడు, బి.సత్యన్నారాయణ, గ్రంథాలయ కార్యదర్శి ఆర్.సత్యనారాయణ, జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ, బి.వి.యస్. రామారావు తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లిమర్ల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. మంగతల్లి, ఏ.సూర్యకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

సెంచూరియన్‌లో మొక్కలు నాటిన విసి

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, డీన్ సన్నీ డియోల్, ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కోట: మొక్కలు నాటుతున్న మెజిస్ట్రేట్ అప్పలనాయుడు

బొబ్బిలి: మొక్కలు నాటి వాటిని చెట్లుగా పెంచి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బొబ్బిలి డిఎస్‌పి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ, నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ ప్రతినిధులు జెసి రాజు, శ్రీనివాసన్, శ్రీహరీలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరుతూ డిఎస్‌పికి, సిబ్బందికి మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఎన్‌ఆర్ఐ హాస్పిటల్ పార్కింగ్ ఆవరణంలో మొక్కలు నాటారు.

పచ్చదనంతోనే కాలుష్యం నివారణ

పచ్చదనంతోనే కాలుష్యాన్ని నివారించగలమని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ, జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణిరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు ఎం.సింహాచలం, కె.సింహాచలం, ప్రసన్నకుమార్, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని పలు సచివాలయాల వద్ద, ప్రభుత్వ పాఠశాలలు, ఎపి ఆదర్శ పాఠశాల, వేపాడలో శ్రీ విక్టరీ పాఠశాల, సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ పి.బాలభాస్కరరావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ ఈశ్వరరావు, శ్రీవిక్టరీ హై స్కూల్ డైరెక్టర్ రాఘవ, సోంపురం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసరావు, వేపాడ పంచాయతీ కార్యదర్శి బి గౌరీ, వార్డు మెంబర్ మెలిపాక రమణ పాల్గొని కొబ్బరి, ఉసిరి, నీడనిచ్చే మొక్కలు నాటారు.

మొక్కలు నాటిన వాకర్స్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీసాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్ద ఉన్న గురజాడ అప్పారావు కాలనీలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ పెంపొందించడానికి, ప్లాస్టిక్ వాడకం మానుకోవాలని ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం క్లబ్ మాజీ అధ్యక్షులు పతివాడ నారాయణరావు పుట్టినరోజు సందర్భంగా సభ్యులు ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-102 మాజీ గవర్నర్ డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు, ఎడ్ల గణేష్, క్లబ్ గౌరవ సలహాదారు ఆరికతోట తిరుపతిరావు, కార్యదర్శి ఐవి.ప్రసాదరావు, కోశాధికారి ఆర్.సి.హెచ్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో వర్షం

ప్రజాశక్తి - వేపాడ

మండలంలో మెరుపులు ఉరుములతో కూడిన ఈదురు గాలులతో వర్షం బుధవారం పడింది. భయంకరంగా ఉరుములు మెరుపులు రావడంతో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం వరకు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడడంతో గృహస్తులు ఇబ్బందులకు గురయ్యారు. వర్షం పడడం వల్ల ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందారు.

రోడ్డుకు అడ్డుగా పడిపోయిన విద్యుత్తు స్తంభం

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి- డెంకాడ

కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బహుమతి ప్రదానం చేశారు. ఈ పోటీలలో రఘుమండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పిల్లా దీక్షిత్ చిత్రలేఖన పోటీలో ద్వితీయ స్థానం, వ్యాసరచన పోటీలో తమ్మిన ప్రశాంతి తృతీయ స్థానం సాధించి మునిసిపల్ కమీషనర్, కాలుష్యనియంత్రణ మండలి అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. వీరిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు, యశోద, రజనీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌభాగలక్ష్మి అభినందించారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులు

ఇవిఎంల తరలింపు

ప్రజాశక్తి-విజయనగరంకోట

ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో ఇవిఎంలు, పోస్టల్ బ్యాలెట్లను గోదాములకు తరలించారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో బుధవారం ఉదయం ఈ ప్రక్రియ నిర్వహించారు. నెల్లిమర్లలోని ఇవిఎం గోదాముల్లో ఒక్కో నియోజకవర్గానికి రెండు గదులను సిద్ధం చేసి, పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు వినియోగించిన ఇవిఎంలను వేర్వేరుగా భద్రపరిచారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ ఇవిఎంలను లెండి, జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలల నుంచి గోదాములకు తరలించారు. పోస్టల్ బ్యాలెట్‌ను కూడా జిల్లా ట్రెజరీ స్ట్రాంగ్ రూముకు తరలించి భద్రపరిచారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - వంగర

మండలంలోని అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లచ్చుబుక్త లోకేశ్వరి, మాన్యం హర్షవర్ధన్‌లు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరి బుధవారం తెలిపారు. ఇటీవల జరిగిన ప్రతిభ పరీక్షలలో పాల్గొని ఎక్కువ మార్కులు సాధించి మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడంతో ఆ ఇద్దరు విద్యార్థులను తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

చురుగ్గా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - వేపాడ

మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పారిశుధ్య పనులను పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో బుధవారం చేపట్టారు. సిసి రోడ్లకు ఇరువైపులా ఉన్న కాలువలలో చెత్త ఎక్కడ ఉన్నా పంచాయతీ కార్యదర్శి బి.గౌరీ తెలుసుకొని వెంటనే గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకుని వెళ్లి చెత్తను తొలగించే విధంగా పారిశుధ్య పనులు చేపడుతున్నారు. ఈ పనులు వార్డు మెంబరు ఎం.రమణ, గ్రామ సర్పంచ్ అర్జునమ్మ ఆధ్వర్యంలో చేపట్టారు.

ఎంజెపి గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

జిల్లాలో ఎంజెపి గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్లు ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కన్వీనర్ సిహెచ్ రమా మోహిని కోరారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని ఎంజెపి బిసి గురుకుల పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి మిగులు సీట్లు ప్రవేశానికి ఈ నెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 20న జరుగుతుందని ఖాళీల వివరాలు ఆయా పాఠశాలల్లో పొందు పర్చినట్లు తెలిపారు.

టిడిపిని గెలిపించిన మహిళలకు అభినందనలు

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని బాణాది, బల్లంకి, ఎం.సింగవరం గ్రామాలకు చెందిన ఎంపిటిసి గొంప తులసి టిడిపిని గెలిపించిన మహిళలకు అభినందనలు తెలిపారు. సింగవరంలో మంగళ వారం రాత్రి కేక్ కట్ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కోళ్ల లలితకుమారికి, ఎమ్‌పిగా విజయం సాధించిన భరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE cum EXCISE COURT, AT VIZIANAGARAM.
O.S. No. 502/2022

BETWEEN:
పెనుమత్స కరుణాకర్ ......ప్లయింటిఫ్
AND:
బాలిసూరిబాబు ......డిఫెండెంట్

Notice to the Defendant:
బాలి సూరిబాబు W/o లేటు అమ్మినాయుడు, H.N.o. 702, ఫేజ్ – 2, వుడాకాలనీ, విజయనగరం మున్సిపల్ కార్పోరేషన్, విజయనగరం జిల్లా.

Hg. Date:24-06-2024

పైన తెలిపిన కేసులో ప్లయింటిఫ్ పై దావా దాఖలు చేసియున్నారు. సదరు కేసులో పై కోర్టువారి నుండి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము పై నెంబర్ కేసు **తే 24-06-2024 ది**న వాయిదా వున్నదని ఈ పత్రికా ముఖంగా తెలియపరుస్తూ సదరు తేది అనగా **తే 24-06-2024 దిన ఉదయం గం॥ 10-30 నిమిషాల**కు మీరు కానీ లేదా మీ తరపున వకీలు గారి ద్వారా కానీ పై కోర్టులో ప్రత్యక్షంగా హాజరు అయి మీ తరపున వాదనలు విన్నవించుకోవలెను. లేని యెడల పైన తెలిపిన కేసులో మీ పరోక్షమున విచారించి తీర్మాణించెదరని శ్రీకోర్టువారి ఉత్తర్వులు ప్రకారము ఈప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

//BY THE ORDER OF THE HONOURABLE COURT //
ఇట్లు
A.KAREEM & S.A.SHAJAHAN,
ప్లయింటిఫ్ తరుపున న్యాయవాదులు,
విజయనగరం. Cell:7386877335.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : ఫస్ట్‌ఫ్లోర్, పి.వి.ఎస్. ప్రైమ్, ఎ.జి. రోడ్, 3 లాంతర్ సెంటర్, విజయనగరం.ఫోన్ :80746 56196

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-06-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 252.84 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop ,DwarakaNagar, Visakhapatnam, నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop, DwarakaNagar, Visakhapatnam, PIN – 530018, CONTACT PERSON AREA MANAGER-NAGESH, CELL NO 89192-39576

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి విజయనగరం వారి కోర్టులో
IA 736/2023 in IP 28/2023

Between :
ఎలకల క్రిష్ణ ...పిటీషనరు
And :
పెద్దింటి దుర్గాప్రసాద్ మరియు ఇతరులు ....రెస్పాండెంట్లు

నోటీసు

R14. చందక సత్యం S/o పైడప్పుడు, వయస్సు 60 సం॥, వ్యవసాయం, R/of యాడిక గ్రామం, మెరకముడిదాం మండలం, విజయనగరం జిల్లా.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఇందలి పిటీషనరు పై నెంబరు ఇన్‌సాల్వెన్సీ IP 28/2023 మరియు IA 736/2023 మీపై దాఖలు చేసి ఇందలి పిటీషనరును ఇన్‌సాల్వెంటు పర్సన్‌గా డిక్లేర్ చేయమని దాఖలు చేసియున్నారు. సదరు పిటీషను తే 28-6-2024దీ మీ యొక్క హాజరు నిమిత్తం వేయబడి యున్నది. కావున మీరు స్వయంగా కాని, మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని కోర్టువారి ముందు హాజరు కావలెను. అటుల **తే 28-6-2024దీన ఉదయం గం॥ 10-30ని॥**లకు హాజరు కాని యెడల మీ పరోక్షములో కోర్టువారు వారియొక్క పత్రములననుసరించి తగిన తీర్పు ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వి.రత్నకుమారి
అడ్వకేట్, విజయనగరం,
సెల్ : 9491842296

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
FDIA 6/2023 in OS 213/2009

బిట్వీన్ :
వెలుచూరి శ్రీరాములు ....పిటీషనరు
And :
వెలుచూరి వెంకటరావు మరియు మరొకరు ......రెస్పాండెంట్లు

నోటీసు

To
(R1) వెలుచూరి వెంకటరావు S/o లేటు సోమయ్య, వయస్సు 55 సం॥, R/of ఆర్తమూరు గ్రామం, గరివిడి మండలం, విజయనగరం డిస్ట్రిక్ట్.

పైన పేర్కొన్న పిటీషనరు మీపై ఫైనల్ డిక్రీ పిటీషను వేసియున్నారు. సదరు పిటీషను మీ హాజరు నిమిత్తం **తే 26-6-2024దీ**న కలదు. కనుక ఆ **దినమున ఉదయం గం॥ 10-30 ని॥**లకు స్వయంగా కాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయవలయును. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టువారి ఆర్డరు ప్రకారం
ఇట్లు
బెల్లాన రవి
అడ్వకేట్, విజయనగరం
సెల్ : 9440522779

మహారాజశ్రీ బొబ్బిలి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.48/2021 in O.S.No. 159/2019

Between:
బుద్దా వెంకట సాయిబాబా ......D.Hr
And:
పిన్నింటి శ్రీనివాసరావు ......J.Dr
To:
పిన్నింటి శ్రీనివాసరావు, S/o. నారాయణ, డోర్ నెం.27-39 మరియు 27-40, వార్డు నెం.7, బ్లాక్ నెం.27, సున్నపు వీధి, బొబ్బిలి మునిసిపాలిటి, విజయనగరం జిల్లా.

పై నెంబరు పిటిషనులో D.Hr అమలు బాకీ మొత్తము సొమ్ము రాబట్టే నిమిత్తము ఇందలి J.Dr పై అమలు షెడ్యూల్ దాఖలా ఆస్తిని జప్తు కోరుతూ పై కోర్టులో అమలు దాఖలు పిటిషను దాఖలు చేయగా శ్రీ కోర్టువారు J.Drకి నోటీసులు అందే నిమిత్తము **తేది. 20.06.2024**కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా దినం మీరు స్వయముగాగాని, వకీలు ద్వారా గాని పై తేదీన **ఉదయం గం॥ 10.30 ని॥**లకు పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియపరుచుకోవలెను. లేనియెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియచేయడమైనది.

పై కోర్టువారు ఆర్డర్ ప్రకారం.
ఇట్లు
J. **శ్రీనివాసరావు,**
న్యాయవాది, బొబ్బిలి.
సెల్: 9440729960

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE, FAMILY COURT, AT: VIZIANAGAARAM
I.A.No. 226 of 2024
In
O.S.No. 09 of 2024

Between:
Tamalapakula Nany & Another ...Petitioners/ Plaintiffs
AND
The Regional Manager, ICICI Bank Ltd, & Another ... Respondents/ Defendants

To,
R2, Yerra Venkata Laxmi
W/o. Y. Eshwar Rao,
Aged about 48 years, Occ: Household,
R/o. 4-126, Gollalapeta Villagte,
Sarika, Cheepurupall,
Vizianagaram District-535 004, A.P

NOTICE

please take notice that the above named petitioners have filed the above suit for perpetual Injunction and the Hon'ble Court has pleased to granted ad-interim injunction against the respondents and the respondent No.2 was not serviving any summons or notices upon the address to the respondent No.2 and the Hon'ble Court pleaed to order for publication against the respondent No.2 and She is directed to appear before the Hon'ble Court on 18-06-2024 at 10:30 AM either personal or through her counsel, otherwise the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
Sd/-
MOHD HUSSAIN
ADVOCATE
Office at : 6-3-563/26/A, Flat No.7, Somavarapu Heights, Erramanzil, Hyd, Telangana State, - 500 082.
Cell: 73866 51276

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA /2024 in IP 4/2024

Between:
వృద్ధుల వెంకట నాగ సూర్య ప్రకాష్ ...పిటీషనరు
And :
కూనుబిల్లి రాము మరియు ఇతరులు ..రెస్పాండెంట్లు

నోటీసు

R1. కూనుబిల్లి రాము S/o అప్పలనాయుడు, వయస్సు 40సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, శివరాం పోస్టు, విజయనగరం డిస్ట్రిక్ట్.
R2. కూనుబిల్లి అప్పలనాయుడు S/o నారాయణ, వయస్సు 70 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, శివరాం పోస్టు, విజయనగరం డిస్ట్రిక్ట్.
R3. రెడ్డి తవిటినాయుడు S/o మహాలక్ష్మి నాయుడు, వయస్సు 35 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, శివరాం పోస్టు, విజయనగరం డిస్ట్రిక్ట్.
R4. కూనుబిల్లి లక్ష్మి D/o అప్పలనాయుడు, వయస్సు 30 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, శివరాం పోస్టు, విజయనగరం డిస్ట్రిక్ట్.
R5. సిరియాల రామకృష్ణ S/o పాపినాయుడు, వయస్సు 33 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, శివరాం పోస్టు, విజయనగరం డిస్ట్రిక్ట్.
R6. వడ్డాది తవిటిరాజు S/o గురుమూర్తి, వయస్సు 50 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, శివరాం పోస్టు, విజయనగరం డిస్ట్రిక్ట్.
R7. అంబల్ల బంగారి నాయుడు S/o దాలప్పడు, వయస్సు 40 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, విజయనగరం డిస్ట్రిక్ట్.
R8. మంత్రి సూరమ్మ W/o చిన్నయ్య, వయస్సు 50 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, శివరాం పోస్టు, విజయనగరం డిస్ట్రిక్ట్.
R9. రెడ్డి అప్పమ్మ W/o లక్ష్మునాయుడు, వయస్సు 50 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, విజయనగరం డిస్ట్రిక్ట్.
R10. అగురు క్రిష్ణ S/o లేటు సూర్యనారాయణ, వయస్సు 35 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, విజయనగరం డిస్ట్రిక్ట్.
R11. సన్నేన నరసమ్మ W/o సూర్యనారాయణ, వయస్సు 50 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, విజయనగరం డిస్ట్రిక్ట్.
R12. సేనాపతి సత్యనారాయణ S/o లేటు నరసింహులు, వయస్సు 35 సం॥, R/of పర్ల గ్రామం, చీపురుపల్లి మండలం, విజయనగరం డిస్ట్రిక్ట్.
R13. పంపాన శ్రీనివాసరావు S/o వెంకటస్వామి, వయస్సు 40 సం॥, LIC ఏజెంటు, R/of ముగడ గ్రామం, బాడంగి మండలం, విజయనగరం జిల్లా.
R14. ముగుల సన్యాసిరావు S/o లేటు శ్రీరామమూర్తి, వయస్సు 40 సం॥, పురోహితుడు, R/of కాపువీధి, గరివిడి గ్రామం మరియు మండలం, విజయనగరం జిల్లా.
R15. కర్రి జయమ్మ S/o రామావు, వయస్సు 40 సం॥, R/of కాపువీధి, గరివిడి గ్రామం మరియు మండలం, విజయనగరం జిల్లా.
R16. తరిగొప్పుల లక్ష్మీనారాయణ, S/o లేటు రమణమూర్తి, వయస్సు 35 సం॥, పురోహితుడు, R/of BC కొలనీ, రేకులషెడ్, గరివిడి గ్రామం మరియు మండలం, విజయనగరం జిల్లా.
R17. పాండ్రంకి కాశీ జగన్నాథం, S/o తెలీదు, వయస్సు 45 సం॥, ఫైనాన్స్ బిజినెస్, R/of కెల్ల గ్రామం, గుర్ల మండలం, విజయనగరం జిల్లా.
R18. సంచాన బంగారినాయుడు, S/o అప్పల నాయుడు, వయస్సు 35 సం॥, ప్రైవేటు ఎంప్లాయి, R/of సదానందపురం గ్రామం, గుర్ల మండలం, విజయనగరం జిల్లా.
R19. సంచాన రామారావు, S/o సూర్యనారాయణ, వయస్సు 36 సం॥, ప్రైవేటు ఎంప్లాయి, R/of సదానందపురం గ్రామం, గుర్ల మండలం, విజయనగరం జిల్లా.
R20. బురిడి గౌరీశ్వరరావు, S/o తెలీదు, వయస్సు 40 సం॥, ఫైనాన్స్ బిజినెస్, R/of హీరో హోండా షోరూమ్ వెనుక పక్క, చీపురుపల్లి గ్రామం, మండలం, విజయనగరం జిల్లా.
R21. కేలాట సూర్యారావు, S/o లేటు అప్పారావు, వయస్సు 60 సం॥, R/of YSR కాలనీ, మెయిన్ రోడ్డు, విజయనగరం టౌన్ మరియు జిల్లా.
R22. మాందాటి కిరణ్‌కుమార్, S/o తెలీదు, వయస్సు 46 సం॥, వర్కింగ్ ఇన్ Lot Mobile, మూడు లాంతర్ల జంక్షన్, విజయనగరం టౌన్ మరియు జిల్లా.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఇందలి పిటీషనరు పై నెంబరు ఇన్‌సాల్వెన్సీ పిటీషను మీపై దాఖలు చేసి అతనిని ఇన్‌సాల్వెంటు పర్సన్‌గా డిక్లేర్ చేయమని దాఖలు చేసియున్నారు. సదరు పిటీషను తే 26-6-2024దీన కలదు. పైన తెలిపిన రెస్పాండెంట్లు అందరూ మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని, స్వయంగా కాని, లేక మీ యొక్క ఆథరైజ్డ్‌పర్సన్‌గాని కోర్టువారి ముందు హాజరు కావలెను. అటుల **తే 26-6-2024దీన ఉదయం గం॥ 10-30ని॥**లకు హాజరు కాని యెడల మీ పరోక్షములో కోర్టువారు వారియొక్క పత్రములననుసరించి తగిన తీర్పు ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వి.రత్నకుమారి
అడ్వకేట్, విజయనగరం,
సెల్ : 9491842296